**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   బుధవారం 5 ఫిబ్రవరి 2025   పేజీలు : 4 వెల : 2.00


## పంచాయితీ ఎన్నికల్లో కులగణన ఆధారంగా సీట్లు ఇస్తాం



దేశ చరిత్రలోనే.. తెలంగాణ రాష్ట్రంలో చేసిన కులగణనే అధికారిక సర్వే అని, దేశానికే ఇది రోల్ మోడల్ అని, రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కులగణన ఆధారంగా సీట్లు ఇస్తామని, అధికారికంగా కులగణన అమలు చేసే బాధ్యత బీసీ కమిషన్‌దేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం అసెంబ్లీలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ %౯% దేశంలోనే మొదటి సారి కుల గణన చేసి చరిత్ర సఅష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే నిర్వహించి వివరాలు సేకరించామని తెలిపారు. తెలంగాణలో విజయవంతంగా కుల గణన కంప్లీట్ చేయడంతో, ఇక దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ప్రధాని మోడీపైన ఒత్తిడి పెరుగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలనే డిమాండ్ మరింత ఎక్కువ అవుతోందన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో బీసీ, ఎస్సీ మైనార్టీలకు న్యాయం జరగనుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ముందుకు వెళతామన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నామని, భవిష్యత్ లో తెలంగాణ డాక్యుమెంట్స్ ను రెఫరెన్స్ గా తీసుకోవాలని సూచించారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తమ కాంగ్రెస్ ప్రభుత్వమే కుల గణన చేపట్టిందన్నారు.2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. కుల గణన రిపోర్టు, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు కేబినెట్, అసెంబ్లీలో ఆమోద ముద్ర పడటంతో.. ఈ రోజు (ఫిబ్రవరి 4) దేశం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే కాపీ చట్టం కాలేదని.అసలు సర్వే ఎవరు చేశారో ఎందుకు చేశారో ఎవ్వరికీ చెప్పలేదన్నారు. ప్రభుత్వ అధికారికంగా సర్వే చేస్తే.. ఆ వివరాలు బయటపెట్టాలన్నారు. దేశ చరిత్రలో మేము చేసింది అధికారిక సర్వే అని అన్నారు.కులగణన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని.. ఈ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. కుల గణనపై ప్రభుత్వం సభలో ప్రకటన చేస్తుందని క్లారిటీ ఇచ్చారు. కుల గణన నివేదికపై చర్చ కు స్పీకర్ అవకాశం ఇస్తే సభలో చర్చ జరుగుతుందన్నారు.

## కులగణనకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం




తెలంగాణలో సామాజిక,ఆర్థిక కులగణన సర్వేకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. రేవంత్ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.కులగణనపై తీర్మానం సందర్భంగా అసెంబ్లీలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ధీటుగా కౌంటర్ ఇచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. కులగణన లెక్కలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని కేటీఆర్ అన్నారు. 2014లో సమగ్ర సర్వే వివరాలు వెబ్ సైట్లో పెట్టామని చెప్పారు . వెబ్ సైట్లో ఉన్న రిపోర్ట్.. ఆరోజు చేసిన సమగ్ర కుటుంబ సర్వేనే అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 51 శాతం. ముస్లీం బీసీలు 10 శాతం కలిపితే ఆనాటి మొత్తం బీసీలు 61 శాతం. 5 శాతం బీసీలను తగ్గించారు. మీ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. ప్రత్యేక మైన బిల్లు తీసుకొస్తారని మేము ఆశించాం. కుటుంబ సర్వేచేసినప్పుడు రేవంత్ పాల్గొన్నారా?. 56 శాత ఉన్న బీసీలకు సబ్ ప్లాన్ తెస్తారని ఆశించాం అని కేటీఆర్ అన్నారు.

# తట్టాబుట్టా సర్దుకోండి..

## 205 మంది భారతీయులను పంపించేసిన ట్రంప్




యూఎస్ లో ఉంటున్న అక్రమ వలసదారులను వెనక్కు పంపించే యాక్షన్ ప్లాన్ కు స్పీడ్ పెంచారు ట్రంప్. అందులో భాగంగా 205 మంది భారతీయులను తిరిగి ఇండియాకు పంపిచేశారు.యుద్ధ ఖైదీల మాదిరిగా యూఎస్ మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ లో అక్రమ వలసదారులుగా గుర్తించిన ఇండియన్స్ ను తిరిగి పంపించారు. టెక్సాస్ నుంచి బయలుదేరిన విమానం మంగళవారం (ఫిబ్రవరి 4) మద్యాహ్నం వరకు ఇండియా చేరుకోనుంది.ఎంతో కాలంగా అమెరికాలో ఉ ంటూ.. సేవ చేసిన తమను యుద్ధ ఖైదీల్లాగ మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ లో తరలించడంపై తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు ఇండియన్స్. ఆగమేఘాల మీద అత్యవసరంగా తీసుకురావడంపై ఆందోళన చెందుతున్నారు. ట్రంప్ నిర్ణయంపై అధికారికంగా యూఎస్ లో ఉంటున్న భారతీయులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం కల్పించుకోవాలని కోరుతున్నారు. అయితే భారత వలసదారులను వెనక్కు రప్పించడంలో భారత విదేశాంగ శాఖ చొరవ తీసుకున్నట్లు తెలుస్తోంది. యూఎస్ అధికారులతో చర్చించి తరలింపుకు సంబంధించి పర్యవేక్షిస్తున్నారు భారత అధికారులు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన సీ-17 ఎయిర్ క్రాఫ్ట్ లో మొత్తం 205 మందిని ఇండియాకు తరలిస్తున్నారు. గతంలో గ్వాటెమాల, పెరూ, హొండూరస్ వలసదారులను పంపించిన ట్రంప్.. తాజాగా ఇండియన్స్ ను వెనక్కు పంపించే కార్యక్రమాన్ని స్పీడప్ చేశారు. అందరినీ పరిశీలించాక, పత్రాలు లేకుండా ఉన్నట్లుగా గుర్తించిన అనంతరం ఇండియాకు తరలిస్తున్నారు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయ పౌరులందరినీ గుర్తించి,స్వదేశానికి రప్పించేందుకు డొనాల్డ్ ట్రంప్ కు సహకరించేందుకు భారత్ సిద్దంగా ఉన్నట్లు బ్లూమ్ బెర్గ్ రిపోర్టులు చెబుతున్నాయి. దాదాపు 18వేల మంది అక్రమ భారతీయ వలసదారులను వెనక్కి పంపాలని అమెరికా గుర్తించింది.. దీనికోసం భారత్ ధృవీకరంచి బహిష్కరణ ప్రక్రియ ప్రారంభిస్తుందని నివేదిక పేర్కొంది.అమెరికాల అధికారిక లెక్కల ప్రకారం.. 2023-24లో 1100 మంది భారతీయ పౌరులను అమెరికా డిపార్టుమెంట్ ఆఫ హోమ్ లాండ్ సెక్యూరిటీ విభాగంబహిష్కరించింది. భారత్ సహా 145 దేశాలకు చెందిన స్వదేశీ విమానాల ద్వారా లక్షా 60వేల మందిని పంపించారు. 2024లో చట్టవిరుద్ధంగా అమెరికాలో కి ఉత్తర సరిహద్దు ద్వారా వలసలు పెరిగాయి. ఇందులో 3 శాతం మంది భారతీయులు అమెరికాలోకి ప్రవేశించినట్లు గుర్తించారు.022 నుండి, ఫిలిప్పీన్స్‌ను అధిగమించి, యుఎస్ చెక్‌పోస్టులలో ఆసియా నుండి అక్రమ వలసదారులలో భారతీయులు అగ్రస్థానంలో ఉన్నారు.2023-2024లో 90,415 మంది భారతీయులు అక్రమ ప్రవేశానికి ప్రయత్నించారని గుర్తించారు. 2022 నాటికి అమెరికా వ్యాప్తంగా ఉన్న 13.3 మిలియన్ల అక్రమ వలసదారుల్లో 2లక్షల 20వేల మంది భారతీయులు ఉన్నట్లు గుర్తించారు. ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులను పంపిచ్చేస్తామని ప్రకటించారు. అన్నట్లుగానే గ్వాటెమాల, పెరూ, హొండూరస్ వలసదారులను పంపించిన ట్రంప్.. తాజాగా ఇండియన్స్ ను వెనక్కు పంపించే కార్యక్రమాన్ని స్పీడప్ చేశారు. అందరినీ పరిశీలించాక, పత్రాలు లేకుండా ఉన్నట్లుగా గుర్తించిన అనంతరం ఇండియాకు తరలిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్ఐ మృతి



రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్ఐతో మరో వ్యక్తి మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో జరిగింది. చిల్వాకోడూరు వద్ద ముందున్న రెండు బైకులు ఢీకొన్నాయి.కారు రోడ్డు కిందకు దూసుకెళ్లడంతో ఎస్ఐ శ్వేతతో పాటు ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. శ్వేత ధర్మారం నుంచి జగిత్యాలకు వెళ్తుండగా ముందున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి, వాటిని తప్పించబోయి ఆమె కారు రోడ్డు కిందకు దూసుకెళ్లింది. దీంతో మహిళా ఎస్ఐ ఘటనా స్థలంలోనే చనిపోయారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో డిసిఆర్‌బి ఎస్ఐగా శ్వేత సేవలందిస్తున్నారు. గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లిలో ఎస్ఐగా పని చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## బిడ్డ పెండ్లి కోసం ఫైనాన్స్‌లో రుణం

### దళారీ మోసంతో కుటుంబం ఆత్మహత్యాయత్నం



ఎదిగిన బిడ్డ పెండ్లి చేసి సంతోషంగా అత్తారింటికి పంపాలని ఆ తల్లిదండ్రులు ఎంతో ఆశపడ్డారు. ఆరుగాలం శ్రమించి పైసా పైసా కూడబెట్టినదానికి తోడు కష్టపడి కట్టుకున్న ఇంటిపై లోన్ తీసుకొని వివాహం జరిపించాలని ఓ దళారీని ఆశ్రయించారు. తీరా దళారీ మోసం చేయడంతో ఆ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఈ విషాదకర సంఘటన బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బేగంపేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి. బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌కు చెందిన బచ్చుల అనసూయ, భరత్‌భూషన్ భార్యభర్తలు. వీరు తమ కుమార్తె వివాహం కోసం లోన్ కావాలని భాను ప్రకాశ్, షఫీలను ఆశ్రయించారు.వీరు అనసూయ, భూషన్‌లకు 2019లో విడతల వారీగా రూ.7 లక్షల నగదు లోన్ ఇప్పించారు. వీరు లోన్ తీసుకునే సమయంలో ఇంటి పేపర్లు మార్టిగేజ్ చేయాలని చెప్పడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వెళ్లి దినాకర్, రజిని పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించారు. అటుపై అనసూయ, భూషన్‌లు నెలకు రూ.15000 వేల చొప్పున కిస్తీలు కడుతూ వచ్చారు.వీటిని ఆ దళారీలకు వారు తెలపగా వాటిని పట్టించుకోవద్దంటూ సూచించారని బాధితులు తెలిపారు. మంగళవారం బ్యాంక్ అధికారులు ఇంటిని జప్తు చేసేందుకు వచ్చారు. వీరితో పాటు పోలీసులు, న్యాయవాదులు సైతం ఇంటికి చేరుకున్నారు. అనసూయ, భూషణ్‌లు వారిని అడ్డుకోని ఇంటిలోపలకి వెళ్లి అయిల్ పోసుకోని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వారించి ఇరు వర్గాల వారికి సంధి కుదిర్చారు. డబ్బులు చెల్లించేందుకు మూడు రోజులు గడువు ఇప్పించడంతో ఘర్షణ సద్దు మనిగింది. బేగంపేట్ పోలీసులు కేసు నమోదు చేసకోని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదానం మహాదానం ఉప్పల ప్రవీణ్



గజ్వేల్ ఫిబ్రవరి 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)

అన్నదానం మహాదానమని కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని గత మూడు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టిన హనుమాన్ భక్తబృందం మరియు నోముల మహేందర్ ను అభినందించి ఈరోజు అయిత సత్యనారాయణ సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు, ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా భావం కలిగి ఉండాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, నోముల మహేందర్, కైలాస ప్రశాంత్,సంతోష్, దుబాకుంట లక్ష్మణ్, మల్యాల వెంకటేశం, శ్రీహరి,విజయ్, రాములు,ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే ఆశాస్త్రీయం



–బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ తిరుణహరి శేషు...

హనుమకొండ జిల్లా కె యు ఫిబ్రవరి04(మన వార్త ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రిపోర్టు ఆశాస్త్రీయంగా ఉంది కాబట్టి సర్వే రిపోర్ట్ ని వ్యతిరేకిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు తెలియజేశారు .సర్వే రిపోర్ట్ కి వ్యతిరేకంగా కేయూ దూర విద్యా కేంద్రంలోని పూలే విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కులగణన నివేదికలో బీసీలను 46 శాతం తక్కువ చేసి చూపించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేసినారు. 2014లో అప్పటి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతం ఉన్న బీసీ జనాభా 46 శాతానికి ఎలా తగ్గిపోయిందని ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారంగా తెలంగాణ జనాభా 3.51 కోట్లుగా ఉంటే పది సంవత్సరాల తర్వాత రాష్ట్ర జనాభా 3.54 కోట్లుగా ఎలా ఉంటుంది. 18 అగ్రకులాల జనాభా 15.79 శాతం గా ఉంటే 134 కులాల బీసీ జనాభా 46 శాతమే ఎలా ఉంటుంది. బీసీలకు నష్టం చేస్తూ అశాస్త్రీయంగా ఉన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని వ్యతిరేకిస్తున్నామని తెలిపరు. కార్యక్రమంలో బిసి నాయకులు దారబోయిన సతీష్,వినయ్ చారి,డాక్టర్ పాలడుగుల సురేందర్, వేణు, చారి,డాక్టర్ రమేష్,బంక రాకేష్,బండి డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..



–ఇంచార్జ్ ప్రణవ్..

హుజురాబాద్,ఫిబ్రవరి04( మన వార్త ప్రతినిధి):

హుజరాబాద్ పట్టణ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెసు పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ తెలిపారు.హుజురాబాద్ పట్టణంలోని రెండవ వార్డులో గల గణేష్ నగర్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు.అనంతరం స్థానికులు అక్కడున్న పరిస్థితులను,సమస్యలను ప్రణవ్ కు వివరించారు.డ్రైనేజ్,త్రాగు నీరు సమస్య ఉందని వివరించగా వెంటనే సంభంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా కాలనీలో ఉంటున్న వారికి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా హుజరాబాద్ పట్టణ అభివృద్ధికి తాము ఎల్లపుడూ అండగా ఉంటామని,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రతిభ పోటీలో కొత్తపల్లి ప్రదానం..




జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి:


విద్యార్థుల్లో ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని వెలికి తీయడమే ప్రధాన లక్ష్యమని ఇటువంటి టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని జమ్మికుంట మండల విద్యాధికారి శ్రీమతి హేమలత తెలిపారు. జమ్మికుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థులకు వారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడినారు.మంగళవారం నిర్వహించిన ప్రతిభ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థి బి. అమర్నాథ్ ప్రథమ స్థానం, ఎం. రాహుల్ (కొత్తపల్లి )శివసాయి వర్షిత (కేజీబీవీ )అశ్లేష (బాయ్స్ )ద్వితీయ స్థానం, స్పందన (కోరపల్లి)సుప్రజ (కేజీబీవి) తృతీయ స్థానం పొందారు. పోటీలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల బాలుర ప్రధానోపాధ్యాయులు సదానందం, ఫిజికల్ సైన్స్ టీచర్లు స్వామి,స్రవంతి మరియు దేవదాస్, రమేష్, సంతోష్ కుమార్, హేమలత, సురేఖ, బాలమణి, భాస్కర్ రెడ్డి,కృష్ణమూర్తి,సతీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడారం,ఐలపుర్ జాతర్లకు బస్ ల సర్వీస్లు

ములుగు పిబ్రవరి 4 మనవార్త

ములుగు జిల్లాలోని మేడారం నందు జరుగు మినీ మేడారం జాతరకు 9 పిబ్రవరి 2025 తేది నుండి 16 పిబ్రవరి 2025 వరకు టిజీఎస్ఆర్టిసి తరపున హన్మకొండ నుండి మేడారం జాతరకు 100 బస్సు లు 400 ట్రిప్స్ ఉదయం 6 గంటల నుండి నడపబడున్నాయని రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపినారు.అలాగే మినీ మేడారం జాతర ఐలాపూర్ నకు 9 పిబ్రవరి 2025 తేది ఆదివారం నుండి 16 పిబ్రవరి 2025 తేది ఆదివారం వరకు బస్సు లను మేడారం నుండి ఐలాపూర్ వయా ఊరట్టం కొండాయి మీదుగా మూడు బస్ లు మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయినపల్లి,కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయని,ఇట్టి సౌకర్యంను ప్రజలు ఉపయోగించు కోవాలని ఆయన ప్రకటనలో తెలిపారు.అలాగే ప్రయాణికులకు రద్దీకి అనుకూలంగా మరిన్ని బస్సులను కూడా పెంచగలమని ఈ సందర్భంగా తెలిపినారు.

## కొనసాగుతున్న కొండపోచమ్మ దేవాలయం జాతర ఉత్సవాలు



–కొండపోచమ్మ ను దర్శించుకున్న సాయి యాదవ్..

గజ్వేల్ ఫిబ్రవరి 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)

తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి మంగళవారం కొండ పోచమ్మ తల్లిని దర్శించుకున్న హైదరాబాద్ అంబర్ పెట్ బోయిని సాయి యాదవ్,స్థానిక తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో వారికి శేషవస్త్రం తో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం రజిత రమేష్,అయిత సత్యనారాయణ మాట్లాడుతూ కొండ పోచమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని,కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొండ పోచమ్మ దేవస్థానం, ప్రతి సంవత్సరం కొండపోచమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంక్రాంతి నుండి ప్రారంభమై ఉగాది వరకు జరిగే కొండపోచమ్మ జాతర ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశంలోని పలు రాష్ట్రాల భక్తులు కొండపోచమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారని, కొమురవెల్లి మల్లన్న సోదరి శ్రీ కొండపోచమ్మ తల్లిగా ఇక్కడ కొలువైందని పురాణ ఇతిహాసాల ప్రకారం, మల్లన్న స్వామి సోదరి కొండపోచమ్మ అన్న మీద అలకతో కొండపోచమ్మ ప్రాంతంలో కొండపై వెలసి కొండపోచమ్మ తల్లిగా విరాజిల్లుతుంది, అలిగి వెళ్లిన కొండపోచమ్మ తల్లి వద్దకు శ్రీ మల్లన్న స్వామి వచ్చి మనము తిరిగి వెళ్ళిపోదామని అడగగా నేను అసలు రాను అని ఇక్కడే ఉంటానని, నీ దగ్గరికి వచ్చిన భక్తులు నా వద్దకు వచ్చే విధంగా చూడాలని కోరగా తధాస్తు అని చెప్పిన శ్రీ మల్లన్న స్వామి, అందులో భాగంగా ప్రతి భక్తుడు శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకున్న వారు శ్రీ కొండపోచమ్మ దేవస్థానం వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళతారని అన్నారు, భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా జరిగే కొండపోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరిస్తున్న పోలీస్ సిబ్బంది, ఆరోగ్యశాఖ, కొండపోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ తాజా మాజీ సిబ్బంది, అధికారులు అనధికారులు, ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్క భక్తుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## అసెంబ్లీ ముట్టడికి వెలుతున్న నాయకుల అరెస్టు



జహీరాబాద్, ఫిబ్రవరి 4 (మన వార్తా): బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులను, నాయకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయి బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి, విజయ్ లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల సమస్యల పరిష్కార దిశగా, పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు వ్యక్తిగత అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల బిల్లులను ఇంతవరకు చెల్లించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తట్టు హెచ్చరించారు.

## పెండింగ్ లో ఉన్న నియోజకవర్గాల్లో స్థానిక సంస్థల ఎన్నికల లోపు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి




–రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్...

హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 04(మనవార్త ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై వారికి కేటాయించిన నిధులు జిల్లా కలెక్టర్ల ఏ ఎకౌంట్లో ఉన్నాయని ఆయా నియోజకవర్గాలకు తక్షణమే నిధులను విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అలాగే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంగళవారం రోజున హనుమకొండలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కోగిల మహేష్, చిట్టి మల్ల సమ్మయ్య మడికొండ రమేష్ అన్నారు.గత 13 నెలలుగా చేసిన ఉద్యమం ఫలితంగానే కొన్ని నియోజకవర్గాల్లో రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అది కేవలం తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి కే గౌరవం దక్కుతుందని వారు తెలిపారు.విడుదల చేసిన నిధులను ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్నటువంటి నియోజకవర్గాల్లో కూడా ఆయా కలెక్టర్ల అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను విడుదల చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి రాష్ట్ర మంత్రి మండలి చొరవ చూపాలని కోరారు లేకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం దళిత బంధు బాధితులు చెప్తారని వారు హెచ్చరించారు.ఒక ప్రాంతాన్ని ఒకర మరో ప్రాంతాన్ని మరోలా ఒక నియోజకవర్గాన్ని ఒకలా మరొక నియోజకవర్గాన్ని మరోలా చూడడం ఇలా సవతి తల్లి ప్రేమ చూపించడం సబబు కాదని వారు తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల లోపు నిధులు మంజూరు చేయకుంటే కచ్చితంగా పూర్వరా తిరిగి కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి విధానాలను ప్రజలందరికీ వివరిస్తామని వారు తెలిపారు త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి మీటింగ్ ను ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ గురించి వివరిస్తామని బాధ్యతలు అందరికీ అండగా పోరాడుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి సలహాదారు దర్శనాల సంజీవ, డివిటి బాల నర్సు, రాష్ట్ర నాయకులు కొలుగూరి సురేష్,ఊట్ల శ్రీనివాస్, పులి రామయ్య, రమేష్ ఎనగందుల మొగిలి, ఆకాష్, బిక్షపతి, శంకర్ సైదులు లక్ష్మయ్య పోలపాక రాజు,జన్ను సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో అభివృద్ధి




–జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..

హసన్ పర్తి మండలం ఫిబ్రవరి 04(మనవార్త ప్రతినిధి):మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అభిప్రాయపడ్డారు.మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసి లో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగ మించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకు గాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీవోలు, కరుణాకర్ రెడ్డి ఏపీఓలు, విజయలక్ష్మి, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తు విధులు నిర్వహించాలి



**–అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమా నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి నోడల్ ఆఫీసర్లకు ఆదేశించారు. మంగళ వారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నియమించిన నోడల్ అధికారులు తమ విధులు నియమ నిబంధనలను పాటిస్తూ రోజువారి రిపోర్టులు సమయంలో పంపాలని, జిల్లాలో మొత్తం 985 ఓటర్లు ఉన్నందున వారు సకాలంలో వచి ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని , పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ ను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని , 17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా 17 మండలాలకు బ్యాలెట్ బాక్సులు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కేంద్రాలకు పంపే ముందల పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ , భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సంబంధిత నోడల్ అధికారులు , సూపరింటెండెంట్ లు రామారావు , శాంతి లాల్ , డిటి సురేష్ , ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఉఉ

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి ఎస్ ఐ చంద్ర మోహన్



**గజ్వేల్ ఫిబ్రవరి 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం కొండపోచమ్మ దేవాలయం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారు జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని, ముఖ్యంగా సెల్ పోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, సూచించారు, అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా,ఉండాలని ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అంబర్ పెట్ బోయిని సాయి యాదవ్, తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్, పోలీస్ సిబ్బంది కళాజాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ లిట్రసీ సెంటర్ నీ ప్రారంభించిన ఎంఈఓ




**–తేజవత్ వేంకటేశ్వర రావు...**

**వాజేడు పిబ్రవరి 4 మనవార్త**

చైల్డ్ ఫర్ ఇండియా అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ లిట్రసి సెంటర్ ని వాజేడు మండల కేంద్రంలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో తేజావత్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఆట వస్తువులు, విద్యా బోధనకు అవసరమయ్యే అదనపు పాఠ్యపుస్తకాలను చైల్డ్ ఫర్ ఇండియా ప్రతినిధులు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తేజవాత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడియన్స్ వారి సహకారంతో పనిచేసే చైల్డ్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులకు వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం సంస్థ రెండు సంవత్సరాల గాను ఉపాధ్యాయులకు సహాయంగా ఒక వాలంటీర్ను నియమించడం చాలా సంతోషం అన్నారు.ప్రభుత్వం ఉపాధ్యాయులు వాలంటీర్ సహకారంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. మండలంలో ఇలాంటి విద్యాఅభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తన ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని సంస్థ ప్రతినిధుల కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు మనోజ్ శిరీష పాల్గొన్నారు.

## 25వ సంవత్సరంవైభవంగా మహాలింగార్చన




**వేములవాడ ఫిబ్రవరి 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ వీధిలో గల ఉప్పుల రవి ప్రసాద్ మరియు వారి సోదరులు కుటుంబ సభ్యులు ప్రతి ఏటా వసంత పంచమి రోజున నిర్వహించే విధంగా 25వ సారి మహాలింగార్చన సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో కొలువైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నిష్ఠ నియమాలతో గత 25 సంవత్సరాలుగా శివ దీక్షను స్వీకరిస్తున్నట్లు తెలిపారు , ప్రతి ఏటా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని తమ నివాసంలో మహాలింగార్చన ఏర్పాటు చేసి విచ్చేసిన స్వాములకు స్వామివారి తీర్థప్రసాద్ తో పాటు బిక్ష ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని , స్వామివారి కృపాకటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలు అలాగే అందరూ కూడా బాగుండాలని వేడుకున్నట్లు తెలిపారు మహా లింగార్చన కార్యక్రమానికి గురుస్వాములు శివదీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట...



**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తిప్పికొట్టారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగణన భారత దేశనికి రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. 50 రోజులు , సుమారు 110మంది అధికారులతో కులగణన చేపట్టి విజయవంతం చేసుకున్నమన్నారు. బీసీ కుల గణన పై ప్రత్యేకంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్చల కోసం సమావేశం పెడితే చర్చల్లో పాల్గొనే దమ్ము ధైర్యం లేక సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విప్ బీర్ల ఆయిలయ్య మండిపడ్డారు. గత పది సంవత్సరాల్లో బీసీలకు మీ నాయకుడు మీ పార్టీ మోసం చేసింది కాబట్టి బిసి నాయకుడైన గంగుల కమలాకర్ కు మీడియా ముందు బీసీల గురించి మాట్లాడే అర్హత నైతిక విలువ లేదన్నారు.గతంలో మీరు చేసిన సమగ్ర కుల సర్వే చేసి ఫాం హౌస్ లో పెట్టారని , భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గత జరిగిన ఎలక్షన్స్ లలో కుల గణన చేయలని మ్యానిఫెస్టోలో పెట్టారని , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 50 రోజులలో కులగణన చేసామన్నారు. ఈ కులగణన వల్ల బీసీలకు పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా మేమెంతో మాకంతా అనే వాట దక్కే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. అసెంబ్లీని మేము మీలాగా ఏక పక్షంగా నిర్వహించాలనుకోలేదన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో అందరినీ చర్చలో భాగస్వామ్యం చేయాలన్నదే మా అభిమతం అన్నారు. ఒకల్లిద్దరితో సభలో మాట్లాడించి సభను వాయిదా వేసుకొని పోయో సంస్కృతి మాది కాదు. ఎ జెండాపైన సభలో సమగ్ర చర్చ జరగాలన్నదే మా ఆలోచన , బీసి కులగణన , ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంత్రివర్గంలో సమగ్ర చర్చ జరిగిందని , అందుకే సభను వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. హరీష్ రావు బిఆర్ఎస్ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ఎజెండాలోని అంశాలపైన వారు మాట్లేందుకు సభాపతి అవకాశం ఇస్తారు..ఇవ్వాలని మేము కూడా కోరుతామన్నారు. ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ఆపాలన్నారు. అసెంబ్లీలో చర్చలో పాల్గొనండి బీసీలకు పెద్దపీట వేయడం కోసం మా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా షిబ్రవరి04(మనవార్త ప్రతినిధి):** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి నెల దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి నిర్ధరణ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల ద్వారా గుర్తించిన బిపి, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు.అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. కాబట్టి క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం,మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియ అనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందని, నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100% స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ షుగర్ నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎంతమందికి బీపీ,షుగర్ పరీక్షలను నిర్వహించారని, మిగతా వారికి కూడా పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బిపి,షుగర్ భారీన పడిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్ లకు దీర్ఘకాలంగా మందులు వాడాల్సి వస్తుంటుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న మందులను వారికి ఏఎన్ఎంలు, ఆశాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చారిత్రాత్మక నిర్ణయం



**–మాట ఇస్తే కాంగ్రెస్ మడమ తిప్పదు ..**

**–ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది..**

**–కులగణనలో పాల్గొనని కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు దానిపై మాట్లాడే అర్హత లేదు..**

**–కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్ ఫిబ్రవరి 04 ( మన వార్త ప్రతినిధి బిక్కు మల్ల రాం సాయి )**

కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈరోజు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూఅసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే –2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75 అంశాల ప్రాతిపదికగా సర్వే జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కులగణన సమగ్ర సర్వేలో పాల్గొనని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ కులగణన పై మాట్లాడే అర్హత లేదని రాజేందర్ రావ్ మండిపడ్డారు. సమగ్ర సర్వే వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు మస్తుండడంతో వారు జీర్ణించుకో లేకపోతున్నారని విమర్శించారు. సమగ్ర సర్వే గురించి వారికి ప్రస్తావించే అర్హత కూడా లేదని సూచించారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను గందరగోళంలోకి నెట్టివేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం టికెట్లు అందిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

## ప్రణవ్ బాబు ను సన్మానించిన అంబేద్కర్ యువ సంఘం నాయకులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** దళిత బంధు రెండో విడత నిధులు మంజూరుకు కృషిచేసిన హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాబోయే రెండో విడత దిశా నిర్దేశల గురించి చర్చించారు. రెండో విడత దళితబంధు లబ్ధిదారులకు వంద శాతం లాభం పొందేలా చేస్తానని మరియు దళారి వ్యవస్థ లేకుండా ప్రజలను సంతోషం పడేలా చేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి రాసపల్లి సాగర్, యువజన నాయకులు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ శనిగారం, తరుణ్ కుమార్, రాచపల్లి రజినికుమార్, రాచపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన..



**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పి ఆర్ సి టీం, సి.హెచ్.సి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు రవాణా సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ జనరల్ వార్డులను సందర్శించి పేషెంట్లను వారికి అందుతున్న సదుపాయాలను గురించి ఆరా తీశారు. ప్రాంతీయ ఆసుపత్రి నుండి రోగులకు అందుతున్న మందులు గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ స్వామి, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా లెక్కలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు..

**–అస్తవ్యస్తంగా కుల గణన..**
**–బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు..**



**హుజురాబాద్, ఫిబ్రవరి04( మన వార్త ప్రతినిధి):** బీసీ కుల గణన జనాభా లెక్కలపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతుందని బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. కుల గణన జనాభా లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయని, ఓసిల జనాభా పెరిగినట్టు చూపుతున్న ప్రభుత్వం నేటి జనాభా ప్రకారం కాకుండా తన ఆలోచన సరళిని మార్చుకొని కేసిఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. 2014 నుంచి 2024 వరకు 10 ఏళ్లలో ఎంత జనాభా ఉందో లెక్కలు తీస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే ఉపకులాలకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగే అవకాశాలుంటాయని ప్రభుత్వానికి విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కళాశాలలో క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన




**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంతు శాస్త్ర అధ్యాపకుడు కే గణేష్ మాట్లాడుతూ క్యాన్సర్ కారణాలు, వివిధ క్యాన్సర్ల రకాల గురించి విద్యార్థుల కు వివరించారు. ఆహారఅలవాట్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ప్రొఫెసర్లు, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రులకు గజమాలతో ఘన సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** కులగణన పూర్తయిన సందర్భంగా మంత్రులను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వప్నా కోటి గజమాలతో ఘనంగా సత్కరించారు. కులగణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల జనాభా ప్రకారము వారికి రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు రిజర్వేషన్లు కల్పించడానికి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సందర్భంగా కులగణన కోసం ఎంతగానో కృషిచేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి,దొంత రమేష్,జిల్లెల్ల తిరుపతి రెడ్డి,తడక శ్రీకాంత్,బొంగోని వీరన్న ,పంజాల అజయ్ తదితరులు.

## స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా రథసప్తమి వేడుకలు.....

**–స్వర్ణగిరి క్షేత్ర దర్శనం..మహా పాప వినాశనం..**
**–సప్త వాహనాల పెన్నిధి..స్వర్ణగిరి క్షేత్ర సన్నిధి..**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మంగళవారం రోజు రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని అన్ని కార్యక్రమాలు శ్రీ శ్రీ శ్రీ రామానుజ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శ్యాసనాలతో అంగరంగ వైభవంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ధర్మకర్త మానేపల్లి రామారావు మాట్లాడుతూ ముందుగా ఆలయానికి విచ్చేస్తున్న భక్తులందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో రథసప్తమి వేడుకలను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నట్లు తెలిపారు. భూమిపై జీవరాసులు సుభిక్షంగా మనగలుగుతున్నయంటే అందుకు కారణం సూర్యుడు. ఈ కారణంగానే భానుడిని కనిపించే దేవుడు అని అంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం సూర్యధనకు ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా భక్తులు సూర్య జయంతి రోజు ఎక్కువగా పూజిస్తారు. మాఘమాస శుక్లపక్షం సప్తమి తిథి నాడు ఈ పర్వదినం వస్తుంది. దీన్నే రథసప్తమి అని కూడా అంటారు. 50 ఏళ్ల తర్వాత మూడు గ్రహాల అరుదైన కలయిక. నేటి నుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది. సర్వ దేవతామయుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు , ఐశ్వర్యం , ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణా చార్యులు మాట్లాడుతూ రథసప్తమి అంటే సూర్య భగవానుని పూజించే పండుగ. సూర్యకాంతి 7 వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే ఆయన ఏడు గుర్రాలు ఉన్నా రథం మీద లోక సంచారం చేస్తాడని వేద వ్మాయం చెబుతుంది. ఏడు గుర్రాలు అనగా గాయత్రి , త్రిష్టుప్ , జగతి , అనుష్టుప్ , పంక్తి , బృహతి , ఉష్ణిక్ వీటి రూపాలు సప్తవరణాలకు సరిపోతాయి. రామ రావణ యుద్ధం సమయంలో రామాయణంలో ఉంది. ఇందులో 30 శ్లోకాలున్నాయి. వీటి స్మరణ వల్ల శారీరక , మానసిక రోగము శోకము వంటి ఇబ్బందులు తొలుగుతాయి. ఈరోజున తల స్నానం చేయమని ధర్మశాస్త్రం చెబుతోంది. సూర్యుడు మకరంలో ఉండగా వచ్చే ఈ దివ్య సప్తమి నాడు సూర్యుని నమస్కరించి స్నానం చేస్తే ఈ జన్మలో చేసిన , గత జన్మలో చేసిన , మనసుతో మాటతో శరీరంతో తెలిసి తెలియక చేసిన సప్తవిధములైన పాపాలను పోగొట్టుకునే శక్తి ఈ రథసప్తమికి ఉంది. రథసప్తమిని పురస్కరించుకొని నేటి ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయానికి భక్తుల సందడి నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ రోజున ముఖ్యంగా తల్లిదండ్రులు లేని వారు వారికి తర్పణం విడుస్తారు. ఈ రోజున ఆకాశంలో నక్షత్ర కూటమి రథం ఆకారంలో ఉంటుందన్నారు. నేటి ఉదయం యాదాద్రి తిరుమల దివ్య క్షేత్రంలో ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు సూర్యప్రభ వాహన సేవ , ఉదయం 9 గంటలకు పెద్దశేష వాహన సేవ , మధ్యాహ్నం 12 గంటలకు హనుమంత సేవ , 2 గంటలకు చక్ర స్నాన మహోత్సవం , 3 గంటలకు గజవాహన సేవ , సాయంత్రం 5 గంటలకు సింహ వాహన సేవ , 7 గంటలకు గరుడ వాహన సేవ రాత్రి 8 గంటలకు స్వర్ణగిరి శ్రీనివాసుడి రథోత్సవ సేవలు ఉంటాయని భక్తులెవరైనా ఈ వాహన సేవలో పాల్గొనాలనుకుంటే 2501/- రూపాయల రుసుము చెల్లించి టికెట్లు పొంది స్వర్గిగిరి శ్రీ వెంకటేశ్వరుని అనుగ్రహానికి పాత్రలు కాగలరని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.


## సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించలేదు

**–ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్...**



**వేములవాడ ఫిబ్రవరి 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా, పటిష్టవంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదని రాజన్న సిరిసిల్లా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటుగా రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కులగణన సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. ఇట్టి సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబాల ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల, తదితర అంశాల సేకరణపై సమగ్ర సర్వే చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదనీ, ప్రభుత్వం ఆధర బాధరగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా సంబంధిత అధికారులు ఇండ్ల వద్దకు వచ్చిన సమయంలో ఉ ద్యోగరీత్యా,వ్యాపారరిత్య,వ్యావసాయరిత్య మరియు ఇతరత్రా కారణాల వల్ల ఇండ్లలో యజమానులు లేకపోవడం, డోర్ లాక్ ఉండడం, కొంత మంది సమాచారాన్ని ఇచ్చుటకు నిరాకరించడం వలన చాల కుటుంబాల వివరాలను అధికారులు సేకరించలేక పోయారని, మిస్ అయిన వారి వివరాలను, డోర్ లాక్ ఉన్న వారి కుటుంబాల వివరాలను మళ్లీ ప్రత్యేకంగా సర్వే చేసి వారందరి వివరాలను సేకరించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు. అలా డోర్ లాక్ మరియు ఇతర కారణాల వలన మిస్ అయిన వారి వివరాలను సేకరించనిచో అసమగ్రంగా కులగణన సర్వే జరిగినట్లు అవుతుందని ,బీసీ లకు అన్యాయం జరుగుతుందని నరేందర్ అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉన్నదనీ, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో 46 శాతం ఉండడం హాస్యాస్పదమని, మళ్లి సర్వే చేసి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని నరేందర్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు చేసిన రిజర్వేషన్లు, విద్య, ఉపాధి తదితర అంశాలపై చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ నెల 6 న వేములవాడలో జరుగనున్న జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశంలో బీసీల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని నరేందర్ అన్నారు.

## 10M+ వ్యూస్ ని సొంతం చేసుకున్న 'తాండల్' థర్డ్ సింగల్



టాలీవుడ్ యువ నటుడు నాగ చైతన్య మరియు సాయి పల్లవిల రొమాంటిక్ యాక్షన్ డ్రామా తాండల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. దేవి శ్రీ ప్రసాద్ కంపోస్ చేసిన ఈ మెలోడీ పాటను శ్రేయా ఘోషల్ మరియు నకాష్ అజీజ్ పాడారు. తాజాగా ఇప్పుడు ఈ సాంగ్ యూట్యూబ్ లో 10 మిలియన్ వ్యూస్ తో ట్రేండింగ్ 2 పోసిషన్ లో ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసి ప్రకటించింది. అల్లు అరవింద్ సమర్పణలో, తాండల్ ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో జరిగిన నిజ జీవిత సంఘటనల నుండి ప్రేరణ పొందింది. షామ్‌దత్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్షన్ ని నిర్వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రియదర్శి, దివ్య పిళై కీలక పాత్రలలో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్‌పై బన్నీ వాస్ ఈ సినిమాని నిర్మించారు.